# నిట్టూర్పు

శ్రీ జనస్వామి కోదండరామశాస్త్రి

"సరో! నన్నే పెండ్లాడతావా లేక...."

"అబ్బ! పోరా! బావా!....

"మీనాన్న ఒప్పుకున్నా; మీ అమ్మ మనకిద్దరికీ వివాహం కానివ్వదు

"యీ లోగానే మా అమ్మ చచ్చిపోతే!...."

"అంతపనీ జరుగితే తప్ప లేకపోతే...."

రాఘవాచార్యులుగారు ఇండియన్ నేషనల్ కాలేజీలో సుమారు ఇరువై సంవత్సరములకుముందు కెమెష్ట్రీ ప్రొఫెసర్ వృత్తి అవలంభించి, ఇప్పటి వఱకూ ఆ వృత్తియందే వున్నాడు. ఆస్థి పాస్తులు లేక, ప్రతివారి దగ్గఱకూ వెళ్లి చెయ్యిచూచి భిక్షించి చదువుకున్న రాఘవాచార్యులుగారు, నేడు నలభై వేల రూపాయలాస్తికి హక్కు దారుడయ్యాడంటే, ఆ ప్రొఫెసర్ వృత్తిలో వున్న మహత్యమే మాఅనిపిస్తుంది. నడివయస్సులోనే భార్యగతించడం వల్ల మళ్లీ ఓ పేదకుటుంబంలోని పిల్లను వివాహమాడాడు. గర్భాదానమైన అయిదవ రోజునే, సవితి కుమార్తెయగు సరోజనిని జూచి ముఖం చిట్లించుకుంటూ ఇంట్లో అడుగు పెట్టింది. అభం, శుభం, ఎరుగని ఆ పసిబాలయగు సరోజనిని జూస్తే సవితి తల్లియగు కాంతమ్మ ఏదో చెప్పనలవిగాని బాధ కలిగినట్లు బాధపడుతుంది. ఆ వెంటనే ఆమె నేత్రములు అసూయా పూరితములవుతాయి, ముఖంలో భయంకర స్వరూపం ప్రవేశిస్తుంది....సరోజని వీపుమీద వాతలు తేలేటట్లుగా దెబ్బలు ఫెడి ఫెడి మని పడతాయి. కూతురు, భార్యామధ్య అడకత్తెరలోని వక్కలాగా నలిగిపోతూన్నాడు శ్రీనివాసాచార్యులు. ఎవరిమాటను కాదన గలడు. సరోజని తన ముద్దుల పుత్రిక. తల్లి లేని పిల్ల. ఎప్పుడూ మన ఇంట్లో వుండేదిగాదు. మహావుంటే రెండు మూడు సంవత్సరాలకంటె ఎక్కువ వుండదు. తరువాత వుంచమన్నా, పుట్టింట వుంచడు ఆమె భర్త, ఆడపిల్లని ఏమన్నా అంటే ఆమె మనస్సు బాధపడుతుందేమో, అన్న భయం ఒకటీ, కాంతమ్మ వయస్సుగల రెండో భార్య మిస మిసలాడే నూత్న యౌవనదశలో వుండి యీ విషయంలో జోక్యంకలుగ జేసుకో గా... పెట్టె, మూటా సవరించి ప్రయాణం కడితే.... అన్న భయం ఒకటే. ఈ రెండు భయములతో... ఆయన మనస్సు దద్దరిల్లుతోంది. కాలేజీలో గూ... ఇదే ఆలోచన. కాని ఇంట్లో సరోజిని, కాంతమ్మ వల్ల పొందే బాధలను చూస్తూంటే, ఆయన హృదయం ద్రవీభూతమౌతోంది. 'సరోజిని తల్లి బ్రతికివుంటే; ముద్దులను మూటగట్టే సరోజిని ముఖాన్నిజూచి ఎంత సంతోషిస్తూండేదో? సరోజిని పలక, పుస్తకములను చేత పట్టుకుని బడికి వెళుతూంటే కిటికీలోనుంచి జూస్తూ ఎంత పుప్పొంగిపోయేదో? వినువారలను ఆనంద ధారాబ్ధిలో వుఱ్ఱూత లూగించే సరోజిని మాటలను జూచి ఆమె తల్లి ఎంత ముద్దులాడేదో' యీ విధమైన ఆలోచనలతో ఆయన బుద్ధి విధీవిరామం లేకుండా పని జేసేది. కాంతమ్మ మరీ ఎక్కువగా కొట్టినప్పుడు తండ్రివద్దకు వచ్చి "నాన్నగారూ" అనే దీనంగా, పొంగి పొఱలివస్తూన్న దుఃఖాన్ని ఆపుకుని ఆపసి హృదయానికి చేతనయిన పని అదే. ఆచార్యులు హృదయంలో వెయ్యితేళ్లు కుట్టినట్లయ్యేది. "అమ్మా ఏడవకు" అని ఎత్తుకుని ఆమెను ఓదార్చి ఆమె పూర్తిగా ఏడుపుమానే వఱకూ క్రిందికి దించేవాడుగాడు.

ప్రపంచ సుఖాలన్నిటినీ చాలాకాల మనుభవించి, తన కునూ, తనయొక్క మొకటి భార్య

రత్నమ్మకునూ వున్న ప్రేమానురాగముయొక్క ఫలితమగు సరోజిని, తల్లి లేకపోయినా తండ్రి అనేవాడు తాను వుండగా ఒకరిచేత చాలా నీచంగా చూడబడటం తన కండ్లతో జూడడానికి శ్రీనివాసాచార్యులకు చాలా దుస్సహంగా వుంది. కాని అప్పటికీ కాంతమ్మను సృతిమించని పద్ధతిలో కేక వేశాడు. అల్లాంటి కేకలను లక్ష్యము జేసే మనిషి కాదా కాంతమ్మ!

ఒక్క సరోజినియే ఇలా తల్లివల్ల అమిత బాధను బొందుతోంటే ఆమెకు ఒక నిర్భాగ్య జీవితోడయ్యాడు. శ్రీనివాసాచార్యుల తోడబుట్టువు ఏదో రకమైన విషజ్వరమువల్ల చనిపోవడమూ, శ్రీనివాసాచార్యులు తప్ప యీ ప్రపంచంలో వేరు దిక్కులేని ఆమె ముద్దులఏకైకపుత్రుడగు ప్రకాశం మేనమామ ఇంట్లోనే నివాసం యేర్పఱచుకోవడమూ జరిగింది.

ప్రకాశం సరోజినికంటె వయస్సులో రెండు సంవత్సరములు పెద్ద. అందచందములో రెండు రెట్లు ఎక్కువ. విద్యాబుద్ధులలో రెండు రెట్లు ఎక్కువ.

పాఠశాల సమయములందు తప్ప వారిద్దరూ ఒకర్ని విడచి ఒకరు వుండేవాళ్లు గాదు. ప్రకాశమును జూస్తే సరోజినికి ఏదో చెప్పలేని మక్కువ. అతనిదర్శనము కలిగితే చాలు; మందమారుతములో గంగా నదీతీరమున, నీటి అలలు తెచ్చి ఇచ్చుచున్న ప్రశాంతమైన సుఖాన్ని అనుభవించి మానవ పురుగు ఎంత ఆనందం బొందగలదో, ఆమె అంత ఆనందాన్ని బొందుతుంది. తన విశాల జీవితమున కంతటికీ, ప్రకాశము ఒక్కడే ఆధరువు అనితలుస్తుంది. తాను సవతి తల్లివల్ల బాధలు పొంది దుఃఖిస్తూన్నప్పుడు, ప్రకాశము వచ్చి "సరో! ఏడవకు" అని ఆదరముగా అనగానే హృదయంలో ఏ మాత్రమూ సంతోషమూ లేక బోయిన, అమృతమును ఉత్పత్తిపఱచే ఆమె రెంటి అధరముల మీదా చిరునవ్వు నృత్యం జేస్తూంటుంది. దినములు గడచిన కొద్దీ ఆమె శరీరంలోని అవయవములూ, ఆమె మనస్సులోని ఆలోచన శక్తియొక్క తీవ్రత, ఆమె శరీరంయొక్క బాహ్యాకారము ఏ విధముగా వృద్ధిబొందుతూన్నాయో; అల్లాగే ప్రకాశము మీద మక్కువ, సవతి తల్లి తనను బాధించునప్పుడు ప్రకాశంయొక్క ఆదరణవల్ల ఆమెకు కలిగే ఆనందమూ, ప్రకాశమే తను అయివుంటే బాగుండుననే కోరికా, వృద్ధి అవుతూన్నాయి.

సరోజినితో, అమ్మ తల్లులాగా పెరిగి పచ్చని రంగుతో చల్లగాలికి వూగిస లాడుతూ చూపరుల హృదయములో ఆనంద కందములను ప్రవేశింపగలిగే శక్తిగలిగి సమస్త భూప్రపంచమూ తన మీద ఆధారపడివున్న దనే గర్వంతో స్వేచ్ఛావిహారము సలుపుతూన్న ఆవరి పైరులకు స్థానములైనటువంటి చేనులలో, సాయంకాల సమయములందు, ఆమె భుజములపై చేయివేసి సంతోషంగా పూర్తి జీవితంలో కలగని ఆనందాన్ని, సంతృప్తినీ బొందుతూ, ముందు కన్పడుచున్న నదీ తటాకమువైపుకి నడిచి పోవడం, అతను ప్రతి దినమూ ఆచరిస్తూన్న మామూళ్లల్లో ఒక్కటి. సరోజిని సవితి తల్లివల్ల బాధపొంది ఎక్కి ఎక్కి ఏడుస్తూ, తాను చదువుకుంటూ కూర్చొన్న ప్రదేశానికి మెల్ల మెల్లగా అడుగులు వేసుకుంటూ వచ్చి "బావా" అని దీనంగా అంటూన్నప్పుడు, ఆమె భుజముపై తన కుడిచేయిని వేసి ఆమె ముఖముకు సూటిగా తన ముఖమును వుంచి తన దృష్టిని ఆమెదృష్టికలిపి, "సరో? ఏడవకు!" అని ఆమెకన్న దీనంగా అభినయించి,సరోజిని హృదయంలోని విచారమునురూపుమాపడం అతనికి ప్రపంచంలో తాను ముఖ్యంగా ఆచరించ వలసిన అన్ని విధులలోనూ ముఖ్యమైనది.

సరోజిని నేత్రములనుండి రెండు నీటి కణములు రాలాయంటే, అతని హృదయకుహరమునుండి వెయ్యి నీటి కణములు రాలతాయి.

వీరిద్దరికీ గల అన్యోన్య మైత్రి, కాంతమ్మ హృదయాన్ని దహించి వేసోంది. ఆమెయొక్క క్రోధాజ్వాల ప్రకాశము వైపుగూడ ప్రసరించినది.

సరోజినికి పన్నెండవ సంవత్సరం దాటగానే, కాంతమ్మకు సరోజినియందు కృత్రిమ ఆపేక్ష కలిగింది. సరోజినిని, ఏ విధముగానైనా సరే తన భర్తకు నచ్చజెప్పి, బరంపురంలో దుర్వ్యత్తులలో జీవితం గడుపుతూ శరీరమంతా చెడురోగముల ముద్దయై వివాహం కానితన తమ్మునకిచ్చి వివాహం చేయాలనుకుంది. అందుకు, శ్రీనివాసాచార్యులు, లోలోపల ఆ వుద్దేశ్యం లేనప్పటికీ బయటకి తల తిప్పక తప్పింది గాదు. ఈ సంగ్రహ చరిత్ర నంతటినీ, తన తండ్రీ సవితి తల్లీ సంవాదముల ద్వారా వింటూన్న సరోజిని లోలోపల కుమిలిపోతోంది. తన హృదయ ఆశాంతినంతటి నీ హృదయం విప్పుకుని చెప్పి, అతనియొక్క ఆదరింపు మాటలవల్ల కొంతవఱకూ శాంతి బొందడానికి, ప్రకాశము గూడా వూళ్లో లేడు. పోనీ, మెడ్రాసు ఆర్ట్సు కాలేజిలో చదువుతోన్న ప్రకాశమునకు వుత్తరం వ్రాదామా అంటే, యీ కఠోరపు వార్తని, అతడు ప్రాణమును సైతమూ వదులుకుంటాడేమో నన్న భయమూ!

ఈ విషమ పరిస్థితిలో తన యొక్క ప్రేమనూ, తనయొక్క ప్రకాశాన్నీ, తనయొక్క ఆత్మనూ నిలబెట్టుకునే సదుపాయం ఆమెకు ఒక్కటీ దోచలా.

ప్రకాశం లేని యీ ప్రపంచం ఆమెకు నరక కూపం. చీకటి రాత్రి. తాను ముందు ఎప్పుడో ప్రకాశమును వివాహమాడి, సాంఘికంగా గూడా అతని ప్రేమను అనుభవిద్దామని ఆశా నదిలో యీదుతూండగా, యీ విషమపరిస్థితి అనే పెద్ద గాయి ఆమెకి అడ్డు వచ్చింది.

సర్వాంగ సుందరమైన ప్రకాశముయొక్క చిత్రపటముతో తన హృదయకోశము నంతయు నిండియుండగా, తనమీద తమ కున్నటువంటి కొద్ది అధికారముతోనూ, కొద్ది బాధ్యతతోనూ, తల్లి తండ్రులు, తనని తీసుకుని వెళ్లి ఒక పెద్ద మురికిగోతిలో దించుతూన్నారే!

సరోజినియొక్క అంగీకార సూచన లేమీ లేకుండగానేఒక శుభముహూర్తాన కాంతమ్మ తమ్ముడు వెంకటేశ్వర్లుకున్నూ, సరోజినికి నీ వివాహం జరిగింది.

తుపాను నాటి సముద్రమువలె, హృదయమునందు దుఃఖ తరంగములు పొంగి పొరలుచుండ సరోజిని విధిలేక వెంకటేశ్వర్లు తన భర్త అని అందరిచేతా అనిపించు కున్నది.

వివాహము జరిగిన పది రోజులకు ప్రకాశం, నేత్రముల వెంట నీటి కణములు రాలుసూ, వాటిని జేబు గుడ్డతో తుడుచుకుంటూ శ్రీనివాచార్యుల గారి ఇంటిముందు బండిలోనుంచి దిగాడు. లోపలికి వచ్చినంతనే తనని పలుకరించిన వారే లేరు. కాంతమ్మ అతనిని జూచి ముఖము చిట్లించు కున్నది. తాను బండిదిగి ద్వారము వద్దకు వచ్చినంతనే ఆహ్వానముజేసి లోపలికి దీసుకుని వెళ్లే సరోజిని ఏదీ? సరోజిని కోసరము ఇల్లంతా జూచాడు. దొడ్డి అంతా జూచాడు. ఎక్కడా సరోజిని కన్పించ లేదు.

దొడ్డిలో ఒక మూలనున్న స్నానాల కొట్లోకి వెళ్లాడు.

సరోజిని క్రిందపడుకుని ముఖానికి చేతులడ్డు పెట్టుకుని ఎక్కి ఎక్కి ఏడుస్తోంది. ప్రకాశం ఆమె దగ్గఱగానే నిలబడ్డాడు. మనిషి అలికిడి వినబడగానే సరోజిని ముఖం ఎత్తింది.

ఆరూపం సరోజిని ముఖంలో, అతనెప్పుడు చూడలేదు. సౌందర్యరాసియైన సరోజినిలో, ఇట్లాంటి రాక్షస రూపం దాగి వుందనే సంగతి అతనికి తెలియదు. తైలస్పర్శ చేత జడలు కట్టుకుపోయి

ముఖంమీద తాండవిస్తూన్న వెంట్రుకలను సర్దు కుని "ప్రకాశం,, అన్నది, ఇహమాట్లాడ లేక పోయింది. కంఠం రుద్ధమైంది.

"సరో! ఏడవకు,, అన్నాడు ప్రకాశం.

సరోజిని తలను తనతొడ మీద వుంచుకొని ఆదరింపు మాటలతో ఆమె దుఃఖాన్ని రూపు మా పాడు. కాని సరోజిని కాంతమ్మవల్ల బాధలుబొంది ప్రకాశం వద్దకు వచ్చి నప్పుడు, ప్రకాశం ఆదరింపు మాటలతో ఆమె దుఃఖాన్ని మాన్పించి నట్లు యిప్పుడు మాన్పించ లేక పోయాడు.

సరో! నా ప్రాణాధారమైన నీవు నాకు దక్కక పోయి నావు. ఇహ నాయీ జీవితంలో తృప్తిలేదు నాకు వచ్చే భార్య నీ కంటె పదిరెట్లు అందాల రాసియైనా సరే, నీ ముఖాన్ని చూడ్డంలోనూ, నిన్ను ఆలింగనం జేసుకోవడం లోనూ, నీతో వెన్నెలలో హుషారుగా మాట్లాడడం లోనూ, నాకు వున్నంత తృప్తి, ఆమె ముఖాన్ని జూడడం లోనూ, ఆమెను ఆలింగనం చేసుకోవడం లోనూ, ఆమెతో వెన్నెలలో మాట్లాడం లోనూ వుండదు. యీనిర్భాగ్య జీవి శూన్య హృదయంతో జీవితా న్ని గడుపుతూన్నా గూడా, నీ ముఖాన్ని పదిహే ను దినముల కొకసారియైనా జూచి ఆనందించ కుండా వుండ లేడు. ఇది ముమ్మాటికీ నిశ్చయం అని నమ్ము,, ఇదీ ప్రకాశం నోటి వెంటవచ్చిన చివరిమాట. యీ మాట మాట్లాడుతూండగా అతని చూపులో చూపుకలిపి జూస్తూన్న సరోజిని యొక్క హస్తములు ఇప్పుడు అతని మెడనుపెన వేసు కున్నాయి. పరాయి స్త్రీ అనేభయంగూడా లేకుండా, సరోజినితో స్వర్గానందం పొందాడు.

ప్రకాశం మెడ్రాసులో యం. ఏ. ప్యాసై గుం టూరు రాగానే, అనేక మంది శ్రీమంతులు తమ పిల్లనిస్తామంటే తమ పిల్లనిస్తామని కబుర్లు చేయడం మొదలెట్టారు. తాను ఇప్పట్లో వివాహం చేసుకో దల్చ లేదని బదులు కబుర్లు పంపించాడు. ప్రకాశం సరోజినికై తన జీవితాన్ని దీక్షగా జరుపుతూ న్నాడు.

నాలుగు సంవత్సరాలు గడచినాయి. సరోజిని తన భర్తతో కలహము లేకుండా, తన హృద యాన్ని భర్తకు అర్పించి కాపురం జేస్తోంది.

ఆమెకు ముగ్గురు సంతానం కలిగారు. నాల్గవ సారి పురుడు పోసుకునేందుకు తండ్రి ఇంటికి వచ్చింది. ఈ సంగతివిని ప్రకాశం సరోజినిని చూ స్తేందులకు శ్రీనివాసాచార్యుల ఇంటికి వచ్చాడు.

సరోజిని మధ్యవరండాలో కూర్చొని పూలురు మాలా అల్లుకుంటోంది. ప్రకాశం బూట్లు బయట విప్పి లోపలకు వెళ్లబోతుండగా సరోజిని ప్రత్యక్ష మైంది. ఆమెను జూస్తూ అక్కడే నిలబడి పూర్వపు సరోజినిని జ్ఞాపకం చేసుకున్నాడు. రోజుకో నూత్న తేజం వుట్టిపడుతలాడే ముఖం, పొట్టిగానూ, పొడుగు గానూ వుండకుండా కుదమట్టసరిగా వుండే ము క్కూ, సిల్కు రవికలోనుంచి తోసుకుని వచ్చే కుచద్వయమూ, వంకరగానూ, పచ్చగానూ వుండి నవనవలాడే మెడవంపూ, లేడి నడకా, త్రాచు పాములాంటి పొడుగైన నల్లనికురుల వాల్జడా,— ఆ సరోజిని యెక్కడా!

శరీరమంతా పాలిపోయి, నడుచుటకైననూ శక్తి లేక రోయుచూ నీరశించుచున్న యీ సరోజ యెక్కడా!

సరోజా! ఎప్పుడొచ్చావు? అన్నాడు ప్రకాశం నెమ్మదిగా.

సరోజిని జవాబు చెప్ప లేక పోయింది. పూర్వ చరిత్ర అంతా స్మరణకు వచ్చింది. నేత్రముల వెం బడి నీటికణములు జల జల రాలాయి. పూలు రుమాలాను అక్కడే విసరికొట్టి లోపలి గదిలోకి వెళ్లింది.

(19 వ పేజీ తరువాయి)

(10 వ పేజీ నుండి)

ప్రకాశం గూడా లోపలిగదిలోకి వెళ్లాడు.

అయిదు నిముసాలు నిశ్శబ్దం !

సరో! నన్ను మరచినావా? అన్నాడు ప్రకాశం ఆమె వంక కన్నార్పకుండా జూసూ.

చిన్న పిల్లలాగా ఏడ్వడం మొదలెట్టింది సరోజ. చిన్న తనంలో ఆదరించినట్లుగా, ఆమె తలను తన ఒళ్లో పెట్టుకుని ఆదరించాడు. అతనికి తన చిన్ననాటి సరోజ జ్ఞాపక మొచ్చింది. తాను ఆదరించి చివఱకు ఒక ముద్దు పెట్టుకోవడం స్ఫురణకు వచ్చింది. ....గుండె మామూలుకంటె ఎక్కువగా కొట్టుకోవడం ఆరంభించినది....సరోజను గట్టిగా కౌగలించుకొని ఒక ముద్దు.... !

సరోజిని అతనిని వెనుకకు త్రోపివేసింది. ప్రకాశరావు ఆశ్చర్యము బోయాడు. తనకు ఇల్లాంటి పరాభవం సరోజినివద్ద కలుగు తుందని అతను ఎప్పుడూ తలచ లేదు. తన కండ్లను తానే నమ్మలేక బోయాడు.

సరో....!అన్నాడు నెమ్మదిగా.

బావా ! ప్రేమ రసమంతా ఇంకిపోయిన యీ శరీరంతో నీవేమి సుఖం అనుభవిస్తావు ? ఎండిన ఆకులాగా వున్న నా బుగ్గమీద నీవు ముద్దు పెట్టుకుని ఏం సుఖం అనుభవిస్తావు ? నాలోని మానవత్వాన్ని పురుషునికిచ్చేనాలోని శక్తినీ,నాయౌవన సౌరభ్యాన్నీ, నా మెదడులోని ఆలోచనా పరిశీలన ఆక్రూర మృగందొంగిలించాడు. నాఅంగీకారమును తీసుకోనకయే వివాహం అనే ఆ కొద్దితంతు యిచ్చే అధికారాన్ని చలామణి చేసుకుని,నా శరీరంతోనూ నా అవయవములతోనూ అనేక విధములుగా క్రీడనలు సల్పాడు. పులి దూకినట్లు నా మీద దూకి నాలోని సంతోషాన్నంతా పాడుజేశాడు. నాకండ్లలోని నీలిత నాన్ని దొంగిలించాడు. నా పెదవుల మీద అమృతాన్ని, పచ్చద నాన్ని మంచి నీటిలా త్రావేశాడు. ....ఆ దుర్మార్గుడు నన్నీ వికృతి రూపంలోకి దించాడు. యీ వికృతరూపం నీకేం సౌఖ్యమివ్వగలదు ? పైగా నాకు అతను నా శరీరంలో అనేక దురార్వ్యాధులను ప్రవేశ పెట్టాడు? అని నోటిని విప్పి జూపింది.

నోటిలో అంగిళ్లలో చిన్న చిన్న పొక్కులున్నాయి. ప్రకాశం శరీరం జలదరించింది.

అబ్బా అని ఒక తీవ్రమైన నిటూర్పు విడుస్తు ప్రకాశం వెనుకకు తిరిగాడు.